జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు : 10


2


## అరకొర చికెన్....
## అసంపూర్తి రికార్డులు...!

ఆగ్రహించిన మండల స్పెషల్ ఆఫీసర్ పత్యా నాయక్

దామరచర్ల కస్తూర్బాలో ఆకస్మిక తనిఖీలు

2లో

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి: మంత్రి ఉత్తమ్...ఎమ్మెల్యే : పద్మావతి రెడ్డి.



2

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
# నాణ్యతగా ఉండాలి

లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలి

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్



నల్గొండ ఆగస్టు 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఇందిరమ్మ గృహా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ చెప్పారు. త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణం నాణ్యతగా ఉండాలని, పూర్తయిన ఇళ్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండా, తిమ్మాయిపాలెం, నెల్లికల్ గ్రామా లలో ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేశారు. ఆయా గ్రామాలలో ఆయన లబ్ధిదారులతో...మిగతా 2లో

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

– మాజీ మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి

నార్కట్ పల్లి, ఆగస్టు 13( ప్రజా జ్యోతి ) పట్టణ కేంద్రంలోని ఎస్ఎల్ఆర్ గార్డెన్లో బుధవారం భీమన బోయిన ప్రశాంత్ యాదవ్ శ్రావణి వివాహా మహోత్సవానికి సూర్యాపేట శాసనసభ్యులు %డ% మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, వడ్డేపల్లి నాగరాజు, నూక సైదులు పాల్గొన్నారు.



### సాగర్ ప్రాజెక్టుకు భారీగా
# కృష్ణమ్మ పరుగులు


8


పేజీ 2లో

## మఠంపల్లి, చౌటపల్లి చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### విద్యార్థులు వర్షానికి తడవకుండా తన కారులో ఎక్కించుకొని తీసుకెళ్ళిన కలెక్టర్

మఠంపల్లి రఘునాథపాలెం రోడ్డులో మఠంపల్లి బ్రిడ్జి వద్ద నీరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తు ఒడడంతో రఘునాథపాలెం వెళ్లే మోడల్ స్కూల్ విద్యార్థులు వాగు దాటేందుకు ఇబ్బంది పడుతుండడాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గమనించి తన కారులో ఎక్కించుకొని మఠంపల్లి మోడల్ స్కూల్ కు క్షేమంగా తీసుకెళ్లారు.

# అరకొర చికెన్.... అసంపూర్తి రికార్డులు...!

## ఆగ్రహించిన మండల స్పెషల్ ఆఫీసర్ పత్యా నాయక్

## దామరచర్ల కస్తూర్బాలో ఆకస్మిక తనిఖీలు



**దామరచర్ల, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**

అంతమంది విద్యార్థులు ఉండగా...ఇంత తక్కువ చికెన్ వండితే ఎలా సరిపోతుంది... స్టాక్ రిజిస్టర్ లో అసంపూర్తిగా వివరాలు ఉన్నాయి... విధి నిర్వహణ అజాగ్రత్తగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు దామరచర్ల స్పెషల్ అధికారి, జిల్లా సహకార అధికారి పత్యానాయక్. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మండల విద్యాధికారి ఏం.బాలాజీ నాయక్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న సమయమని పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజనమును పరిశీలించిన ఆయన మెనూ సక్రమంగా అమలు చేయకపోవడంపై ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యకు సరిపడా చికెన్ లేకపోవడంపై ఆగ్రహించారు. మీ ఇంట్లో పిల్లలకు ఇలాగే వండి పెడతారా అంటూ సిబ్బందిని, కస్తూర్బా ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ సైదమ్మను నిలదీశారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించిన ఆయన వారం రోజులుగా వివరాలు అసంపూర్తిగా నమోదు చేయడం పట్ల అకౌంటెంట్ ను మందలించారు. మెనూ సక్రమంగా అమలు చేయకపోయినా, విధి నిర్వహణలో అజాగ్రత్తగా ఉన్నా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందడంపై అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాల వలన డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున, చికిత్స కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని డాక్టర్లకు సూచించారు. వారి వెంట డాక్టర్ కిరణ్, పీహెచ్సీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మఠంపల్లి, చౌటపల్లి చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





## విద్యార్థులు వర్షానికి తడవకుండా తన కారులో ఎక్కించుకొని తీసుకెళ్ళిన కలెక్టర్

**మఠంపల్లి ఆగస్టు 13 ప్రజా జ్యోతి**

మఠంపల్లి రఘునాథపాలెం రోడ్డులో మఠంపల్లి బ్రిడ్జి వద్ద నీరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తు ఒడడంతో రఘునాథపాలెం వెళ్లే మోడల్ స్కూల్ విద్యార్థులు వాగు దాటేందుకు ఇబ్బంది పడుతుండడాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గమనించి తన కారులో ఎక్కించుకొని మఠంపల్లి మోడల్ స్కూల్ కు క్షేమంగా తీసుకెళ్లారు.ఒక వేల రాత్రి వరకు వరద తగ్గకపోతే రాత్రికి భోజనం ఏర్పాటు చేసి వర్షం తగ్గిన తర్వాత వాహనం ఏర్పాటు చేసి విద్యార్థులను వారి ఇంటికి పంపించాలని అధికారులను ఆదేశించారు .విద్యార్థుల పట్ల జిల్లా కలెక్టర్ చూపించిన ప్రేమ,శ్రద్ధల పై నెటిజన్లు ప్రశంసలు కురివి స్తున్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా తన కారులో తీసుకు వెళ్లి పాఠశాలలో వదలడమే కాకుండా క్షేమంగా తిరిగి వారి ఇళ్లకు చేరేలా తీసుకున్న శ్రద్ధ నిజంగా గొప్ప విషయం అంత



కుముందు జిల్లా కలెక్టర్ మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెర్వు వెళ్లే రోడ్డు బ్రిడ్జిపై చెరువు నుండి నీరు ఉధృతంగా ప్రవహించటంతో ప్రజలను బ్రిడ్జి పై నుండి వెళ్లకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడే ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగా రాథోడ్ ,ఎంపీడీవో వెంకటాచారి,వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓ లు,అధికారులు,సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి: మంత్రి ఉత్తమ్...ఎమ్మెల్యే : పద్మావతి రెడ్డి.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే : పద్మావతి రెడ్డి.

**నడిగూడెం ,ఆగస్టు 13 ,ప్రజా జ్యోతి:**

భారీ వర్షాల దృష్ట్యా ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అధికారులను ఆదేశించారు. రెండు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు,చెరువులు పూర్తిగా నిండిపోవడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని,శిథిలమైన భవనాల్లో నివాసముంటున్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించేందుకు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చూడాలన్నారు. విద్యుత్ వైర్లు ట్రాన్స్ఫార్మర్లు మోటార్ల వద్ద రైతులు జాగ్రత్త వహించాలని ఏమైనా అనుకోని సంఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత మండల జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులకు పోలీసులకు 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. వాగులు వంకలు చెరువులు దాటేటప్పుడు వాహనదారులు, పాదాచార్యులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.పిల్లలను బయటకు రాకుండా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని తప్పనిసరి అవసరమైతేనే బయటకు రావాలని ప్రజలను కోరారు.మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ స్టీలు, సిమెంటు వంటివి ఎక్కువగా వాడడం వల్ల ఇంటి వ్యయం పెరుగుతుందని, అలాగే నిర్దేశించిన కొలతలు కాకుండా ఎక్కువ కొలతలతో ఇళ్ళు నిర్మించుకున్నా వ్యయం పెరిగే అవకాశం ఉందని, అందువల్ల నిర్దేశించిన ప్రకారమే ఇల్లు నిర్మించుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే



దశలవారిగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, తదితరులు ఉన్నారు.



# ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

మిర్యాలగూడ, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా,కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకుడు జిల్లా కనకయ్య లు అన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా విధించిన 25, 50 శాతం సుంకాలను వ్యతిరేకించాలనీ, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన చట్టం, కొత్త జాతీయ సహకార విధానాన్ని రద్దు చేయాలన్నారు.అన్ని పంటలకు కనీస మద్దతు ధర సీ2 ప్లస్50 ఫార్ములాపై నిర్ణయించినా కానీ, కొనుగోలుకు హామీ ఇవ్వడానికి ఒక చట్టాన్ని రూపొందించాలన్నారు. రైతులకు సమగ్ర రుణ మాఫీ చట్టం చేయాలన్నా రు. మైక్రోఫైనాన్స్ కంపెనీ లు చేస్తున్న వేధింపులను ఆపాలని,విద్యుత్రంగాన్ని ప్రైవేటీకరించడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిషేధించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను మాఫీ చేస్తూనే, గ్రామీణ ప్రాంతాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్రామీణ ప్రాంతాలకు రోజుకు 24 గంటల విద్యుత్అందించాలన్నారు.2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని,నెలకు రూ.10 వేలుగా అన్ని ప్రభుత్వ పెన్షన్‌లను చేయాలన్నారు. పెన్షన్ (వృద్ధాప్యం, వితంతువు, వికలాంగులు)ను ఒక చట్టం చేయడం ద్వారా ప్రాథమిక హక్కుగా చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో వామపక్షాల నాయకులు రవి నాయక్, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, ఊర్మిల, వెంకట్ రెడ్డి, జిల్లెంలా శ్రీనివాస్ రెడ్డి, వస్కుల సైదమ్మ,కాశి, చిరుమల బిక్షం, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

కోదాడ టౌన్, ఆగస్టు 13( ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో షి టీమ్ సిబ్బంది పట్టణంలో గల కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి, బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసుకోవద్దని కోరినారు. మేసేజ్ ల రూపంలో గాని, అసభ్యకరమైన పదజాలంతో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించడం జరిగింది. షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. 'నిషా ముక్తి భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హదాసా రాణి , వైస్ ప్రిన్సిపాల్ అప్పారావు , షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# యూజ్ లెస్ ఫెలో... వివరాలు చెప్పా ఏం పీకుతావ్...!

## హుంకరించిన గ్రామ కార్యదర్శి

## దురుసు ప్రవర్తనపై....సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):

బోనాల పండగ పై ప్రశ్నించినందుకు గ్రామ కార్యదర్శి ఇష్టారీతిలో దుర్భాషలాడాడంటూ బుధవారం వేములపల్లి మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ వార్డ్ సభ్యుడు పుట్టల సందీప్ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ పేరుతో గ్రామ కార్యదర్శి జి.లక్ష్మణ్ ఊర్లో చందాలు వసూలు చేశాడని, ఈ విషయంలో తాను కార్యదర్శి కి ఫోన్ చేసి వసూలైన డబ్బుల వివరాలు, దాతల పేర్లు గ్రూపులో పెట్టాలంటూ కోరగా, తనను ఇష్టం వచ్చినట్టు నానా దుర్భాషలాడాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి సంబంధించి ఏ సమస్యపై ప్రశ్నించినా ప్రజలతో కూడా ఇలాగే దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడుతున్నాడు అంటూ ఆరోపించారు. అతను మాట్లాడిన ఆడియో రికార్డును సబ్ కలెక్టర్ కు అందజేసినట్లు తెలిపాడు.బాధ్యతాయుతమైన అధికారిగా ఉంటూ ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్న అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు పై స్పందించిన సబ్ కలెక్టర్ ఈ అంశంపై విచారణ చేపట్టాల్సిందిగా డిఎల్పిఓ ని ఆదేశించినట్లు సమాచారం.




# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

కోదాడ టౌన్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):

కోదాడ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం కోదాడ పట్టణంలో శ్రీవిద్య జూనియర్ కళాశాల వద్ద విద్యార్థుల తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తమ్మనబోయిన నరేష్ మాట్లాడుతూ,భారతదేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమని స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి స్వరాజ్యం సాధనకై పోరాటం నిర్వహించిందని ఆ క్రమంలో భారతదేశానికి స్వతంత్రం సిద్ధించడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. స్వతంత్ర అనంతరం శాస్త్రీయ విద్యా విధానం అదేవిధంగా ప్రభుత్వ విద్యకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్య పరిరక్షణకై అనేక పోరాటాల నిర్వహించిందని వారు అన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం పైన వాళ్లకు చిత్తశుద్ధి లేదని అన్నారు. నూతన విద్యా విధానం అంటూ విద్యను కార్పొరేటీకరణ, శాస్త్రీయ విలువలు లేకుండా హేతుబద్ధతలేని మూఢనమ్మకాలను పెంచి పోషించే విలువలను తరగతి పాఠ్యపుస్తకాలలో చెప్పించి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వీరుల, పోరాటాలను తొలగిస్తుందని అన్నారు. అదేవిధంగా కొఠారి కమిషన్ సూచించినట్టు కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం నిధులు ఇప్పటివరకు కేటాయించలేదని అన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వాలు అమలు చేసిన నేషనల్ ఫెలోషిప్పు రద్దుచేసి ప్రైవేటు యూనివర్సిటీలకు ద్వారాలు తెరుస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తుందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి నియమించకుండా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధుల కేటాయించిందని పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు కానీ దానికి భిన్నంగా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధులు కేటాయించి రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యాశాఖ మంత్రిని నియమించకుండా, సుమారుగా 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ప్రజల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాత్విక్ నిరంజన్ విజయ్ నందు భారతి శైలజ విజయ వసంత మౌనిక ప్రత్యూష నజీమ జానకి అనిరుద్ శివ లక్ష్మణ్ శ్రీధర్ రఘు చందు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు



**నాంపల్లి,ఆగస్టు,13(ప్రజాజ్యోతి):**

మాదకద్రవ్యాలు,డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, విద్యే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. రాజు, ఎస్ఐ మొగుళ్ళ శోభన్ బాబులు అన్నారు. బుధవారం నాడు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి దుష్ఫలితాలు బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో ఆశలతో పెంచి పెద్ద చేశారని, విద్యే లక్ష్యంగా ముందుకు సాగి, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో బంగారు బాటలు వేసుకోవాలని, కుటుంబ పోషణకు సహాయకులుగా ఎదగాలని ఆశిస్తుంటారని, అటువంటి కుటుంబాల్లో నుండి వచ్చిన విద్యార్థులు తెలిసో, తెలియకో మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కావద్దని కోరారు. ప్రస్తుత సమాజంలో గంజాయి, మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా యువత వినియోగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. ముందు జాగ్రత్తగా విద్యార్థులు వాటికి దూరంగా ఉండి, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సామల వెంకటేశ్వర్లు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ఇన్చార్జి ప్రిన్సిపల్ చిలుకూరి రామేశ్వరీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం.. కమిషనర్ గురులింగం...



**నాగార్జునసాగర్ జులై 27(ప్రజా జ్యోతి)**

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మాణంలో పట్టణ ప్రజలు భాగస్వామ్యం కావాలి నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ గురులింగం పిలుపునిచ్చారు, బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ గురులింగం సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు,మత్తును నిర్మూలిద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం అనే నినాదాన్ని పగడాలు పలికారు,అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మత్తు బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న,యువతకు, పట్టణ ప్రజలకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ తన వంతు కృషి చేయాలన్నారు,నేటి సమాజంలో రోజురోజుకూ మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పెడతోవ పడుతున్న యువసమాజం కు సరైన సందేశం అందించాలి అన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ అధికారులు,మరియు మున్సిపల్ సిబ్బంది, యం మహేష్,కే సంధ్య,బాలాజీ,అర్చన,కీర్తి రెడ్డి, జయరాజు ,చెన్న మల్లు ఉమ్మా,విజయ్ కుమార్, రవికుమార్,సైదా,( శీను,మల్లేష్, హరికాంత్,మల్లేష్,సురేష్,శ్రీనివాస్,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు

**గరిదేపల్లి,ఆగస్టు 13(ప్రజా జ్యోతి):**



వ్యక్తి అదృశ్యమైన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండల పరిధిలో చోటు చేసుకుంది ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన పులిజాల సుజాత కుమారుడు పులిజాల మధు(36) 20 మార్చి 2025 న ఇంటి నుండి వెళ్ళిపోయాడు. హైదరాబాద్ వెళుతున్న అని చెప్పి బయలుదేరి వెళ్ళి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు.మధు విజయవాడ కు చెందిన రేష్మ ను ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఒక కుమారుడు శ్రీహర్ష(4) ఉన్నాడు.భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో ఇంటి నుండి వెళ్ళడని,ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో తల్లిదండ్రులు బంధువులు,స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించడం లేదు.తల్లి పిర్యాదు తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చెరువుగట్టు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## - మల్లికార్జున్ రెడ్డి

**నార్కట్ పల్లి, ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి ):**

మండలపరిధిలోని చెరువుగట్టు గ్రామంలో ఇటీవల కోలాటం భజన బృందం నేర్చుకున్న సుమారు 80 మంది మహిళలకు రేగట్టే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేగట్టే మల్లికార్జున్ రెడ్డి గారి చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగామల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. వారి ఆత్మవి శ్వాసం, ఆత్మగౌరవం పెంపొందించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సాంప్రదాయ కళలతో పాటు సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనది" అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్రను అభినందిస్తూ, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక చైతన్యం పెంపొందిం చడంలో సహాయపడతాయని తెలిపారు. మహిళలు అందజేసిన చీరలను ఆనందంగా స్వీకరించి రేగట్టే ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, దాసోజు శంకరాచారి (కోటి), గ్రామ మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు..గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. వారి ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెంపొందించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సాంప్రదాయ కళలతో పాటు



సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనది" అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్రను అభినందిస్తూ, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక చైతన్యం పెంపొందించడంలో సహాయపడతాయని తెలిపారు. మహిళలు అందజేసిన చీరలను ఆనందంగా స్వీకరించి రేగట్టే ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, దాసోజు శంకరాచారి (కోటి), గ్రామ మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# ప్రతి కుటుంబానికి పెద్దన్నగా అండగా ఉంట.. ఎమ్మెల్యే బాలు నాయక్

**మల్లేపల్లి, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**

ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని గౌరికుంట తండా లో పలు ఇండ్లు నీటమునిగిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్యే బాలు నాయక్ గౌరీ కుంట తండా ప్రభావిత ప్రాంతాలను పర్యటించి, పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటగా అధికారులు, పంచాయతీ సిబ్బందితో సమావేశమై, వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలపై సమగ్ర నివేదికను కోరారు.మల్లేపల్లి పట్టణంలోని తక్కువ భూభాగాలు, ప్రధాన రహదారులు, కాలనీలలో నిల్వ నీటిని తక్షణమే తొలగించేందుకు సూచించారు. అలాగే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి కాల్వలను శుభ్రపరచడం, తాత్కాలిక పంపులు అమర్చడం, అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ప్రజలతో మమేకమై, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్న బాలు నాయక్ , సహాయక చర్యలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, తండలో నీట మునిగిన వారికి తక్షణ సాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు డా. వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, , స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ఇంజినీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరినీ ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి

**నార్కట్ పల్లి, ఆగస్టు 13( ప్రజా జ్యోతి ):**మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో సిపిఐ(ఎం) జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి 72వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి నుంచి ఉద్యమాల్లో పాల్గొనివరని ఆ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై దేశ ప్రజల కోసం అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించారని అన్నారు. సోనియాగాంధీ ప్రధానమంత్రిగా ఉండి ఎమర్జెన్సీ విధిస్తే నెహ్రూ యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు,పోరాటాలు చేశారని అన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత కార్పొరేట్ పెత్తందారులపై అనేక ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు,కుమ్మరి శంకర్,దండు రవి, ఆమనగంటి ఐలయ్య,సోమనబోయిన సైదులు,మహమ్మద్, లింగయ్య ,కృష్ణ,గిరి తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షంతో పొంగిన వాగులు... వంకలు

### పలు గ్రామాల్లో రోడ్లపైకి నీరు, రాకపోకలకు తీవ్ర అంతరాయం

### వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్





**చింతలపాలెం ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :-**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో చింతలపాలెం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మునుపెన్నడూ లేనంత భారీ వర్షాలు కురుస్తుండడంతో పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపై నీరు చేరి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దొండపాడు గ్రామంలో మెయిన్ రోడ్డుపై ఎర్రవాగు, బుగ్గ మాదారం వద్ద బండలరేవు, కర్తవాగు పొంగిపొర్లడం తో జగ్గయ్యపేట, పులిచింతల ప్రాజెక్టుకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గుడిమల్కాపురం వద్ద లో లెవెల్ బ్రిడ్జిపై వరద ప్రవాహం పొంగి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అదే విధంగా మండల కేంద్రం నుండి కిష్టపట్టి గ్రామాలకు వెళ్లే రోడ్డులో లో లెవెల్ బ్రిడ్జి పై నుండి బట్టి బీటు వాగు పొంగి ప్రవహించడంతో కోదాడ నుండి చింత్రియాల వెళ్లే బస్సు సర్వీసులు రద్దయ్యాయి, దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారుల పైకి వరద నీరు చేరడంతో ఆంధ్ర%-%తెలంగాణ రాష్ట్రాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత సంవత్సరం ఆగస్టు నెలలో దొండపాడు లో వరద బీభత్సం నేపథ్యంలో దొండపాడు లోనీ ఎర్రవాగు, బైపాస్ రోడ్డు వద్ద వరద ఉధృతి పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. బైపాస్ రోడ్ లో నీరు వెళ్లడానికి బ్రిడ్జి సరిపోకపోవడంతో వరద రోడ్డు పైకి వస్తుందని ఆర్ అండ్ బి ఏఈ శివ కుమార్ చెప్పడంతో నూతన బ్రిడ్జికు ప్రపోజల్ పెట్టాలని సూచించారు. అనంతరం ప్రజలు సురక్షితంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లరాదని ఆయన హెచ్చరించారు. స్థానిక పరిస్థితులను అంచనా వేసి అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి, ఆర్ఐ ఆత్రేయ, ఆర్ అండ్ బి ఏఈ శివ కుమార్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మల దహనం



**ఆలేరు, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):**

83వ క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం పురస్కరించుకొని క్విట్ కార్పొరేట్స్ డే లో భాగంగా ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో మోడీ, ట్రంప్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్దన్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం దేశ వ్యవసాయ రంగానికి, రైతాంగానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రైతు వ్యతిరేక చట్టాలను తాత్కాలికంగా ఉపసంహరించిన బీజేపీ ప్రభుత్వం, ఇప్పుడు దొడ్డిదారిన వాటిని తిరిగి అమలు చేయాలని ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. అమెరికా నుంచి పాడి, కూరగాయలు, ఆహార పదార్థాలు, ధాన్యాలు నియంత్రణ లేకుండా దిగుమతి చేసుకునే విధానాలు భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, చిరబోయిన రాజయ్య, బర్మ బాబు, మామిడాల బాల మల్లేష్, గడ్డం మంకయ్య, కుర్రి మార్కండేయ, పంజాల మురళి, యెలగందుల సిద్ధులు, సిరిమర్తి నర్సయ్య, చిరబోయిన కొమురయ్య, ఇక్కిరి శ్రీనివాస్, కట్టా సమరసింహారెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పద్మశ్రీ సుదర్శన్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు సందర్భంగా 200 జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

**కోదాడ టౌన్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):**

కోదాడ, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సత్యమేవ జయతే సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాదెళ్ళ బాలకృష్ణ ఆధ్వర్యంలో అమరులైన స్వతంత్ర సమరయోధులకు, అమరులైన సైనికులకు, దేశానికి వెన్నుముకైనా రైతన్నలకు సంఘీభావంగా ఖమ్మం రోడ్ లో గల



నాదెళ్ళ సత్య అనంతలక్ష్మి నిలయము నుండి రామిరెడ్డి పాలెం రోడ్డు లో గల 100 అడుగుల జాతీయ జెండా వరకు 20 ట్రాక్టర్స్, 100 బైకులు, రైతులతో, కార్మికులతో, రిటైర్డ్ ఆర్మీ వారితో శుక్రవారం స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం ఎనిమిది గంటలకు ర్యాలీ నిర్వహించబడును. ఈ ర్యాలీలో 200 జాతీయ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమమునకు దేశభక్తులు అందరూ పాల్గొనగలరని ప్రార్థన.

# ఆలేరు పురపాలక సంఘంలో నిషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ కార్యక్రమం

### విద్యార్థులచే ప్రమాణం చేపిస్తున్న కమిషనర్ బి శ్రీనివాస్

**ఆలేరు, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):**

ఆలేరు పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లతో కలిసి మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మరియు మత్తు పదార్థాలు చాక్లెట్ రూపంలో మార్కెట్‌లోకి వస్తున్నాయని, ముఖ్యంగా వి ఆర్ కాలేజీ, ప్రభుత్వ



జూనియర్ కాలేజీ, ఆలేరు కళాశాల విద్యార్థులు ఈ మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, తోటి వారికి ఆదర్శంగా ఉండి, సమాజంలో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు లేదా అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. యువతను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని, ఇది దేశ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి. జగన్ మోహన్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ జే. రాజారాం,



ఎక్సైజ్ సీఐ దీపిక, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్లు, %ు=% కాలేజీ ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప, వైస్ ప్రిన్సిపల్ యు. రాజు, పరిపాలన విభాగం కే. కీర్తి, పర్యావరణ ఇంజనీర్ డి. నర్సింహులు, కార్యాలయ సిబ్బంది, సంబంధిత వార్డు ఆఫీసర్లు ఏ. అనిత, సుకన్య, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

### యువత మత్తుకు దూరంగా ఉండాలి

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ

### మత్తు పదార్థాలు వినియోగిస్తే బంగారు భవిష్యత్తు అంధకారం

### -కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**అనంతగిరి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**

మత్తు పదార్థాల వినియోగం వల్ల భవిష్యత్ అంధకారం అవుతుందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మత్తుపదార్థాలు ఉపయోగించినా, రవాణా చేసిన చట్ట రిత్యా నేరమన్నారు. మత్తు పదార్థాల కేసుల్లో విద్యార్థులు ఇరుక్కుంటే మంచి భవిష్యత్తు కోల్పోయి జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దుతామంటూ మత్తుకు దూరంగా ఉండాలని డీఎస్పీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్ నవమన్, కృష్ణారావు నాగ ప్రసాద్ గోపిరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యకు పరిష్కారం చూపిన సబ్ కలెక్టర్

## సబ్ కలెక్టర్ ను సన్మానించిన కల్లేపల్లి రైతులు

**మిర్యాలగూడ, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**

ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యను తక్కువ సమయంలో పరిష్కరించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను బుధవారం దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన రైతులు సన్మానించారు. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 148 ప్రభుత్వ భూమిలో గత 20 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ గతంలో పాస్బుక్కులు కూడా కలిగి ఉన్నారు.కానీ గత ప్రభుత్వ హయాంలో వచ్చిన ఎల్ ఆర్ యు పి సమయంలో ఆర్టి సర్వే నెంబర్లోని భూమి మొత్తం తొమ్మిది వందల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని తప్పుగా నమోదు జరిగడం తో ధరణి పాస్ బుక్కులు రాక, ఆ భూములను పార్ట్ బి లో ఉంచడం జరిగింది. గత పది ఏళ్లుగా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలను ప్రజలు కోల్పోయారు. ఈ విషయాన్ని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కాగా ఇటీవల రైతులు సబ్ కలెక్టర్ దృష్టికి విషయం తీసుకుపోవడంతో స్పందించిన ఆయన కల్లేపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 148 లో



అటవీశాఖ,రెవెన్యూ అధికారులతో ఉమ్మడి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు గతంలో కబ్జాల ఉండి పట్టాగలిగిన రైతులకు నూతన పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ విషయంలో సబ్ కలెక్టర్ చూపిన చొరవవలెను భూమిపై హక్కు పొందామని రైతులు హర్షం వ్యక్తం చేశారు. అందుకే కృతజ్ఞతగా ఆయనను ఘనంగా సన్మానించినట్లు రైతులు తెలిపారు.

# ఆలేరు పద్మశాలి మండల కమిటీ సమావేశం



**ఆలేరు, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):**

చేనేత కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఆలేరు పట్టణంలోని బి ఎం పి ఎస్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం సమీపంలో పద్మశాలి ఆలేరు మండల కమిటీ సమావేశం మండల పద్మశాలి అధ్యక్షులు సామల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అంకం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అంశాలుగా పద్మశాలి చేనేత కళాకారుల అభివృద్ధి, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని గౌరవ అధ్యక్షులు రచ్చ రాం నర్సయ్య, మండల అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ, చేనేత భరోసా, త్రిఫ్ట పథకం, చేనేత భీమా, రుణమాఫీ వంటి ప్రభుత్వ పథకాలు ప్రతి కళాకారునికి అందేలా కృషి చేయాలని, మూడు నెలలకొకసారి మండల సమావేశాలు జరిపి చేనేత కళను కాపాడటానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15 ఉదయం 9 గంటలకు బజాజ్ షోరూం పక్కన జెండా ఆవిష్కరణ కార్యక్రమంనకు సభ్యులందరు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ పద్మశాలి అధ్యక్షులు ఎలగందుల లక్ష్మీనారాయణ, నోముల వాసుదేవ్, కొలనుపాక గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎలగందుల వెంకటేశ్వర్లు, మాజీ వార్డులు ఎలగందుల రామబుషి, చింతకింది నరసింహులు, గుండు బిక్షపతి, అందేరాములు, రచ్చ ఆంజనేయులు, అంకం మల్లేశం, ఎలగందుల సిద్ధులు, ఎలగందుల చక్రపాణి, దాసి లక్ష్మీనారాయణ, సీత బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత



# కల్పించాలి.. సిపిఎం నాయకులు

**మఠంపల్లి ఆగస్టు 13 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో బీసీలకు 42 % రిజర్వేషన్ చట్ట భద్రత కల్పించాలని డిప్యూటీ తహసిల్దార్ బాలరాజు కు మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్,మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.జగన్ మోహన్ రెడ్డి,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా,మండల నాయకులు దాట్ల వీర బ్రహ్మచారి,అవరయ్య,బద్దుల సైదులు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...!

## అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి రావద్దు

## - రూరల్ పోలీసుల విజ్ఞప్తి

**మిర్యాలగూడ, ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రూరల్ సి ఐ పి ఎన్ డి ప్రసాద్. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో




వాగులు, కాలువలు ఉధృతంగా ప్రహిస్తున్నాయని ఇలాంటి సమయంలో ఎవరూ కూడా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని ఆయన ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడం తో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయం లో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంబాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలి. అదేవిధంగా లావుడి తాండ, రామన్నపేట, తడకమళ్ళ గ్రామ శివారులోని పిల్లవాగు వరద ఉధృతి వల్ల ఒకటి, రెండు అడుగుల ఎత్తు ప్రవహిస్తున్నందున అటువైపు ఎవరు నడవకుండా ఉండాలన్నారు. మోటార్ సైకిల్ పైన వెళ్లేటటువంటి వాహనదారులు, ప్రజలు జాగ్రత్త గా ఉండాలని కోరారు.

# మొక్కలు నాటడం అందరి బాధ్యత

**హాలియా,ఆగస్టు13(ప్రజా జ్యోతి):**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని11 వ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు.మొక్కల సంరక్షణతోనే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందడమే కాకుండా సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు.కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మెప్మా టి ఎం సి పద్మ,మున్సిపల్ అధికారులు రవికుమార్,ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపిచ్చిన ఎస్సై అజ్మీరా రమేష్

**మల్లేపల్లి, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని క్రాంతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఎస్సై రమేష్ పాల్గొని కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులతో మాదకద్రవ్య నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మరియు మత్తు పదార్థాలు చాక్లెట్ రూపంలో మార్కెట్‌లోకి వస్తున్నాయని, ముఖ్యంగ విద్యార్థులు ఈ మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు.



డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, తోటి వారికి ఆదర్శంగా ఉండి, సమాజంలో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు లేదా అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసువారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగల్ల అశోక్, ఏవో యర్రమాద గోవర్ధన్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చాకిరాలలో దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా

**నడిగూడెం, ఆగస్టు 13, ప్రజా జ్యోతి:**



ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్టగను పుల మోసే మాదిగ అన్నారు. బుధవారం మండలంలోని చాకిరాల గ్రామం ప్రధాన రహదారిపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో దళితులతో కలిసి ధర్నా నిర్వహించారు. చాకిరాల పరిధిలోని 88/7 సర్వేనెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమణదారులు ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని, ఆక్రమణదారుల నుండి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చాకిరాల గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ నాయకులు శ్రీను, స్వామి కృష్ణ, జాకుభ్, ముత్యాలు, సురేష్, నమ్రుత, మైసయ్య, లక్ష్మయ్య, గోపి, వెంకన్న, నాగరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి



**నాంపల్లి, ఆగస్టు,13(ప్రజా జ్యోతి)**

:రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను కలిసి వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యంగా పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు ఏర్పాటు చేయాలని, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్నం భోజనం సంబంధించి కేవలం 9 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, 20 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దనంజి, నరేష్, మహేష్, కిరణ్, తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించాలన్నదే తమ లక్ష్యం...

**మునుగోడు: ఆగస్టు, 13, (ప్రజా జ్యోతి )**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించాలన్నదే వెదిరే పూలమ్మ పౌండేషన్ లక్ష్యం అని ఫౌండేషన్ సభ్యులు వెదిరే విజేందర్ రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 206 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో వెదిరే పూలమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా వాలంటరీను నియమించేందుకు వెళ్లిన సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్ విద్యార్థులకు కరాటే , యోగ సమయంలో సరైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలపడంతో వెంటనే స్పందించిన వెదిరే విజేందర్ రెడ్డి విద్యార్థులకు అవసరమైన కార్పెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. యోగ , కరాటే సమయంలో ఉపయోగించుకునేందుకు కార్పెట్లను అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని




గుర్తు చేస్తూ, పట్టుదలతో చదివి రాబోయే రోజుల్లో ఉద్యోగాలను పొంది సమాజ సేవలో ముందుకు రావాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో మునుగోడు మండల తహసీల్దార్ నరేష్ , మండల పరిషత్ అధికారి విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భిక్షం గౌడ్, సుధాకర్ రెడ్డి, సంకు శంకర్, నాంపల్లి కృష్ణ, గోలి అనిల్ , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో మాదకద్రవ్యాల నిషేధ ప్రతిజ్ఞ

**ఆలేరు, ఆగష్టు13(ప్రజా జ్యోతి):**



నషా ముక్త్ భారత్ అభియాన్ ( ఎన్ ఎం బి ఏ ) లో భాగంగా, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి ఆదేశాల మేరకు బుధవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాదకద్రవ్యాల నిషేధ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఆలేరు ఎక్సైజ్ సి ఐ దీపిక మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణ కోసం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ ఎస్ ఐ , డిగ్రీ మరియు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్, లెక్చరర్స్, సిబ్బంది మరియు ఎక్సైజ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలేరు లో యువజన ర్యాలీ



**ఆలేరు, ఆగష్టు 13(ప్రజా జ్యోతి):**

ఈనెల 16న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని ఆలేరు నియోజకవర్గ యువజన విద్యార్థి సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఐకాన్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు యువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆయిల్ కృష్ణ, మామిడాల భానుచందర్ తెలిపారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాకలో వారు మాట్లాడుతూ ఈ ర్యాలీ యాదగిరిగుట్ట ముఖద్వారం నుండి లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ వరకు సుమారు రెండు వేల మంది యువజనులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు పరిదే సంతోష్, యూత్ నాయకులు సొంటెం ప్రవీణ్, జివ్వాజి ప్రదీప్, కొంతం రాజు, మామిడాల క్రాంతి, చిరబోయిన పరమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచేవరకు పోరాటం ఆపం: ఆలేరు సన్నాహక సభలో మంద కృష్ణ మాదిగ

**ఆలేరు, ఆగష్టు 13(ప్రజా జ్యోతి):**



గత ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ ఇచ్చేంతవరకు పోరాటం ఆపమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సన్నాహక సభ బుధవారం ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో సన్నాహక సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు వి హెచ్ పి ఎస్ నాయకుడు జాలపు సిద్దారెడ్డి అధ్యక్షత, లోడి ధనుంజయ్య గౌడ్ స్వాగతం పలికారు. మందకృష్ణ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్‌ను రూ.ఆరు వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్‌లను రూ. నాలుగు వేలుగా పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చి ఇరవై నెలలు గడిచినా పెన్షన్ పెంచలేదని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో జరగనున్న చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు గ్రామాల వారీగా పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి , వి హెచ్ పి ఎస్, అనుబంధ సంఘాల నాయకులు గుజ్జ అశోక్, బండ జహంగీర్, బిర్రు మహేందర్ మాదిగ, నల్ల చంద్ర స్వామి మాదిగ, దుబ్బ రామకృష్ణ మాదిగ, పుట్టల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**నడిగూడెం ,ఆగస్టు 13, ప్రజా జ్యోతి:**

నడిగూడెం గ్రామ మరియు మండలంలో ఉన్న చెరువులు, వాగులు వంకలు అలుగులు పోస్తున్న నేపద్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజయ్ కుమార్, ఎంపీడీవో మల్సూర్ నాయక్ లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గల చౌదరి చెరువు అలుగు పోస్తున్న ప్రాంతాన్ని, గ్రామంలో గల ముంపు ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిధిల వ్యవస్థకు చేరుకున్న భవనాలలో ఉంటున్న ప్రజలు సురక్షిత ప్రాంత వెళ్లాలని, రైతులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గర, విద్యుత్ మోటార్ల దగ్గర ఎవరు కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని,ఏదైనా అనుకోని సంఘటన జరిగితే సంబంధిత మండల అధికారులకు డయల్ 100 సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం మేరకు తెలంగాణలో రాబోవు అత్యవసరమైతేనే బయటికి రావాలని అన్నారు.




# సాగర్ ప్రాజెక్టుకు భారీగా కృష్ణమ్మ పరుగులు

**గేట్ల ద్వారా కృష్ణమ్మ పాల పొంగుల జలదృశ్యం,**

**ఎడతెరిపి లేకుండా నాగార్జునసాగర్ లో దంచి కొడుతున్న వానలు**

**ప్రాజెక్టు26 క్రస్ట్ గేట్ల ద్వారా,2 లక్షల 54 వేల 784క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల**

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,254784 క్యూసెక్కులు,**



**నాగార్జునసాగర్ ఆగస్టు13(ప్రజాజ్యోతి)**

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా భారీగా వానలు దంచి కొడుతున్నాయి,ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ప్రాజెక్టులు పూర్తిగా జలకల సంభవించుకుంది,ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది, శ్రీశైలం ప్రాజెక్టు ఇన్ ఫ్లో,1,89,651 వేల క్యూసెక్కులు నీరు కొనసాగుతుండగా ,ప్రాజెక్టు,నుంచి , నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల అవుతుంది ప్రాజెక్టు నుంచి 26 ప్రధాన రేడియల్ క్రస్ట్ తెరిసి నీటిని దిగకు విడుదల చేస్తున్నారు,బుధవారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం588. 90,అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 308. 7614,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 4050, క్యూసెక్కులు,ఎడమ కాల్వ నిల్ గా వుంది,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28705,క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా1,800క్యూసెక్కులు,ప్రాజెక్ట్ నుంచి ఔట్ఫ్లో 296645 విడుదలవుతుండగా, ప్రాజెక్టు రేడియేల్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా, 262090,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది, ఇందులో 8 గేట్లు పది అడుగులు,18 గేట్లు ఐదు అడుగులు, తెరిచి నీటిని నీటిని విడుదల చేస్తున్నారు, దీంతో ప్రాజెక్టుకు జలకళ సంభవించుకుంది, సాగర్ లో ఎడతెరిపు లేకుండా భారీగా దంచి కొడుతున్న వానలు ఉదయం నుంచి ఓ మోస్తారు వర్షం వస్తుండగా సాయంత్రానికి మరింత పెరిగింది,కాలనీలలో అక్కడక్కడ జలకల సంభవించుకుంది,

# రాందాస్ తండాలో పొంగిపొర్లిన శేశిలేటు వాగు

నాంపల్లి,ఆగస్టు,13(ప్రజాజ్యోతి):మండలంలోని రాందాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని శశిలేటి వాగు బుధవారం ఉదయం తెల్లవారు జామున 4గంటల నుంచి పొంగిపొర్లుతున్నది. దీంతో ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. సమాచార నిమిత్తం నాంపల్లి పోలీస్ బృందం అప్రమత్తమై అక్కడికి చేరుకొని ముందస్తు జాగ్రత్తగా ప్రయాణికులకు పలు సూచనలు ఇస్తూ వెళ్లకూడదని చెప్పి తిరిగి పంపించారు. దీంతో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే ప్రయాణికులు ఎలా వెళ్లాలో అర్థం కాని పరిస్థితి. పలువురు ప్రయాణికులు చిట్టెంపాడు, నేవిల్లగూడెం, దామెర, నేరళ్లపల్లి గ్రామాల మీదుగా దూర ప్రయాణమైనప్పటికీ ప్రయాణం చేశారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## పాలకీడులో ఎంపీ తండా, కల్మెట్ తండాను, పరిశీలించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**పాలక వీడు, ఆగస్టు 13(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుండె బోయిన గూడెం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.రాత్రి కురిసిన వర్షంతో చెరువులు నిండిపోవడంతో వరద నీరు రోడ్డుపైకి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో నర్లింగల గూడెం గ్రామం నుండి గుండె బోయిన గూడెం వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారి రాకపోకలు నిలిచిపోయాయి. అటు బాపన కయ్య వాగు కూడా చుట్టుముట్టడంతో ఆ గ్రామ ప్రజలు బయటకు వెళ్లే మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమయంలో అత్యవసర ఆరోగ్య సమస్యలు ఎదురైతే తమ పరిస్థితి ఏందంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ప్రధాన రహదారిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించి బాపన కయ్య వాగు పై కొత్త బ్రిడ్జి ఏర్పాటు చేస్తే జాన్ పహాడ్.జోహార్ లాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు కూడా ఇది ఉపయోగపడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో గుండె బోయిన గూడెం గ్రామస్తులు జాన్ పహాడ్ చేరుకునేందుకు వీలుంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి స్పందించి జిల్లా యంత్రాంగంతో విచారణ జరిపి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి ఈ సమస్య తలెత్తుతుందని గ్రామస్తులు చెపుతున్నారు.ఈ విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించివరద ముంపు ప్రాంతాలను పాలకీడు మండలంలో ఉన్న మిగడంపాడు తండా, కల్మెట్ తండాలను పరిశీలించి అక్కడున్న పరిస్థితులను తెలుసుకున్నారు.పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండండి మీకు ఏమైనా సహాయం అవసరమైతే వెంటనే అందుబాటులో ఉన్న, మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, కరెంటు డిపార్ట్మెంట్, అగ్రికల్చర్, పోలీస్ వారికి తెలియపరచండి. మీరు కూడా ఇక్కడ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోండి అని అధికారులకు సూచించారు.ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, పాలకీడు ఎంపీడీవో లక్ష్మి, పాలకవీడు తాసిల్దార్ కమలాకర్, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహసిల్దార్ జి.దశరథ**

**వలిగొండ ఆగస్టు ఆగస్టు 13,(ప్రజాజ్యోతి):**



ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి స్థానిక తహసిల్దార్ జి. దశరథ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని వాగులు, కాలువలు ఉధృతంగా ప్రహిస్తున్నాయని ఇలాంటి సమయంలో ఎవరూ కూడా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని ఆయన ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడం తో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయం లో విద్యుత్ మోటార్లు వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని తీసుకోవాలన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా "ప్రజలు అప్రమత్తంగా ఉండాలి"

**- డిసిపి జి.సుధీర్ బాబు**

**జూలూర్- రుద్రవెల్లి లోలేవల్ బ్రిడ్జిను సందర్శించిన డిసిపి**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిపి జి.సుధీర్ బాబు కోరారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూర్- రుద్రవెల్లి లోలేవల్ బ్రిడ్జిపై నుండి మూసి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మూసి వాగును డిసిపి జి.సుధీర్ బాబు అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ అధికారులతో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రహిస్తున్నాయని ఇలాంటి సమయంలో ఎవరూ కూడా వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి సిఐ రాములు ట్రాఫిక్ సిఐ ప్రభాకర్ రెడ్డి ఎస్సై భాస్కర్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో భాస్కర్ ఆర్ఐ వెంకట్ రెడ్డి ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం

## మాదకద్రవ్యాల వినియోగం ద్వారా యువత భవిష్యత్తు నాశనం అవుతుంది,

నాగార్జునసాగర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

మాదక ద్రవ్యాల వినియోగించడం ద్వారా యువతకు మానసిక,శారీరక ఆరోగ్యానికి హాని కల్పిస్తాయని,నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్ అన్నారు,బుధవారం నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ హిల్ కాలనీ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా సీఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువతను చెడు మార్గంలో నడిపిస్తాయి,ఒకసారి దీనికి బానిసలైతే ఎంతటి అకృత్యాలు,నేరాలు చేయడానికి,వెనుకాడరన్నార రని అన్నారు, కాబట్టి,విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.వీటికి అలవాటు పడిన విద్యార్థులు,యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. అని అన్నారు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలి వాటిపై తగు సూచనలు తెలిపి,మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరూ పాటుపడా లని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు, అలాగే వీటితోపాటు రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని,విద్యార్థులు అందరూ చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని.తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.




## వెయ్యి మంది స్టూడెంట్ తో ర్యాలీ

## యువత డ్రగ్స్ ను వ్యతిరేకించాలి

## యువత మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

## నల్గొండ అడిషనల్ ఎస్పీ రమేష్

నల్గొండ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)

యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా యువత అంతా డ్రగ్స్ ను వ్యతిరేకించాలని అలాగే మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలని నలగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ తెలియజేశారు. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సైదాబాబు ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ లో భాగంగా యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాన్ని 1000 మంది స్టూడెంట్స్ తో నల్లగొండ పట్టణ కేంద్రంలో ని పాలిటెక్నిక్ కాలేజ్,ఐటి టవర్, అర్జల బావి వద్ద ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనవుతుందని విద్యార్థులు ,తల్లిదండ్రులు, మరియు యువత ముందుండి ఈ డ్రగ్స్ ని వ్యతిరేకించాలని కోరారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎంతో విస్తృతంగా విరాటమైన కార్యచరణను కొనసాగిస్తుందని గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు యువత ముందుండాలని సమాజంలో మార్పు తెచ్చే శక్తి యువత చేతిలో ఉందని ఈ సందర్భంగా ఏ ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రూరల్ పోలీస్ సిబ్బంది మరియు ప్రైవేట్ కళాశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







## మూసి వరద ప్రాంతాలని పరిశీలించిన జిల్లా కలెక్టర్, రాచకొండ సిపి

వలిగొండ ఆగస్టు 13( ప్రజా జ్యోతి)

వలిగొండ మండలం సంగెం బీమలింగం లో లెవెల్ బ్రిడ్జిని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు.ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండి బ్రిడ్జి దాటే సావాసం ఎవరు చేయొద్దని అన్నారు.అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే ఇంటి నుంచి బయటికి ఎవరు కూడా రావద్దు అని అన్నారు.విద్యుత్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.జిల్లాలో 5 ,6 మండలాలు స్వయంగా నేను వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ హనుమంతరావు.జిల్లాలో సుమారు 56 లో లైన్ వరద ప్రవాహం చోట్ల గుర్తించినట్టు వాటి వద్ద పోలీసు సిబ్బంది నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. యువకులు అత్యుత్సాహంతో వాగు దాటాలని ప్రయత్నాలు చెయ్యవద్దు ఎప్పటికప్పుడు పోలీస్ సిబ్బంది సూచనలను పాటించాలని ప్రజలకు సూచించారు. రెండు మూడు రోజులు



కుంభవృష్టి వర్షాలు ఉన్న నేపథ్యంలో గొర్ల బర్రెల కాపర్లు ఎవరు కూడా వాగుల వద్ద పశువులను మేపవద్దని సూచించారు. మూసి వరద పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు :హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మూసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వలిగొండ మండలం సంగెం లో లెవెల్ బ్రిడ్జి వద్ద వరద ఉద్రితిని పరిశీలించారు. వరదనీరు ఎక్కువగా వచ్చే పరిస్థితుల్లో రహదారులను తాత్కాలికంగా మూసివేయాలని అధికారులను సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వలిగొండ ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి , తహసీల్దార్ దశరథ, ఎస్సై యుగంధర్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ , పోలీస్ శాఖ అండ్ రెవెన్యూ శాఖ పాల్గొన్నారు.

## చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందిన అజయ్ కుమార్ కు ఘన సన్మానం

## టీఎన్జీవో ఉద్యోగులు సంఘం

నల్లగొండ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)

నీటిపారుదల శాఖలో సూప రెండెంట్ఇంజనీర్గా గంధం వారి గూడెం సర్కిల్లో పనిచేస్తున్న అజయ్ కుమార్ నల్లగొండ జిల్లా చీఫ్ ఇంజనీర్గా పదోన్నతి పొంది ఉద్యోగ బాధ్యతలు బుధవారం చేపట్టడంతో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ,నాగిళ్ల మురళి మాట్లాడుతూ అజయ్ కుమార్ క్రమశిక్షణ గల ఉద్యోగిగా నిబద్ధతతో పని చేస్తూ చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ డి ఐ రాజు, జిల్లా కోశాధికారి నీటిపారుదల శాఖ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మేడి జయరావు, మిర్యాలగూడ పట్టణ టిఎన్జీవో కార్యదర్శి మధుసూదనా చారి, కొండమల్లేపల్లి టీఎన్జీవో యూనిట్ అధ్యక్షులు కోశాధికారి కత్తుల మనోజ్ ప్రదీప్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహేష్ ,పట్టణ అధ్యక్షులు లక్ష్మయ్య ,జిల్లా జాయింట్ సెక్రటరీ సైదులు ,ఐసిడిఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, పట్టణ జాయింట్ సెక్రెటరీ ఎండి యూనస్ ,వైస్ ప్రెసిడెంట్ అలాగే పదోన్నతి పొందిన రాజరత్నం కూడా సన్మానించారు.



## సాగర్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర

నాగార్జునసాగర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

నాగార్జున సాగర్,నందికొండ బీజేపీ టౌన్ అధ్యక్షులు,ఎర్రబోయిన రాజు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర,ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.బుధవారం సాగర్, బిజెపి టౌన్ అధ్యక్షులు రాజు ముందుగా,లోహర్ ఘర్ తిరంగా యాత్రను హిల్ కాలనీ,బీసీ స్కూల్ వద్ద నుండి కెనాల్స్ మీదుగా,జూనియర్ కాలేజ్,బస్టాండ్ మరియు హిల్ కాలనీ బజార్ నుండి,పైలాన్ కాలనీ గాంధీబజార్,బైపాస్ మీదుగా జెన్ కో,పైలాన్ బస్టాండ్,పిల్లర్ వరకు ఈ యాత్ర కొనసాగింది,ఈ కార్యక్రమం లో కొమ్ము రాందాస్,గణేష్ తంగా రాజు,ఆత్మకూరు రమణయ్య,వావనగిరి జయమ్మ,సుమ తంగరాజు,పద్మారెడ్డి,కిన్నెర రమణమ్మ, మూడవత్ విక్రమ్ నాయక్,మరియు కార్యకర్తలు,యువత,స్థానిక ప్రజలు, తదితరులు.పాల్గొన్నారు.



# భారీ వర్షానికి కూలిన ఇల్లు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

మఠంపల్లి ఆగస్టు 13 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలంలోని చెన్నాయి పాలెం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షానికి భూక్య గోప్లి ఇల్లు కూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రి సమయంలో ఇల్లు కూలడంతో పాటు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.ముసురు వర్షాలకు ఉన్న ఇంటి పైకప్పులు పడిపోవడంతో తలదాచుకునే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇల్లు పాక్షికంగా కూలిపోయాయని తహసీల్దార్,ఆర్ఐ లకు తెలిపామని బాధితులు



# స్వతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్గొండ ఆగస్టు 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):

స్వతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై బుధవారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 15 న ఉదయం 9:30 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ సంవత్సరపు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ పతాకావిష్కరణ, అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సందేశం ఉంటుందని, ప్రభుత్వ అభివృద్ధిని ప్రస్ఫుటించే విధంగా శకటాలను ప్రదర్శిస్తారని, పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల ప్రధానం, ఆయా పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ ఉంటుందని, అంతేకాక ఆయా శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించడం జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లలో భాగంగా మరోసారి ఆయా శాఖల అధికారులు వారికి ఇదివరకే ఆదేశించిన విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వర్తించాలని చెప్పారు. ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని విద్యార్థులు 9 గంటల లోపు పరేడ్ గ్రౌండ్ కి వచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ముఖ్య అతిథులకు పంపించాలని ఆర్డీవోను ఆదేశించారు. వర్షానికి ఇబ్బంది పడకుండా రైన్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీరు, ఇతర అన్ని ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అడిషనల్ ఎస్పీ రమేష్ ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దౌర్జన్యాలు

## 60 దళిత కుటుంబాలు రోడ్డు పాలు

## మా భూమి పట్టాలు మాకు ఇవ్వాలి

నల్గొండ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన 60 దళిత కుటుంబాలు గుడిసెలు వేసుకొనినివాసముంటు నవ యసర్వేనెంబర్ 290 298 ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన మేడారం యాదయ్య తండ్రీ మల్లయ్య అనే వ్యక్తి తప్పుడు ఆధారాలతో కూడిన పట్టా కాగితం తెచ్చుకొని మా నివాస స్థలాలను తగలబెట్టి మహిళలను కొట్టి మాకు ఆస్తి నష్టం కలుగజేశారని వారిపై వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మా భూమి పట్టాలు మాకు ఇవ్వాలని వారు కోరుతూ.. బుధవారం నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో ఏవో మోతిలాల్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే జగన్ మాట్లాడుతూ..దళితులకు సంబంధించిన భూమిని అధికార బలంతో మేడారం యాదయ్య అనే వ్యక్తిస్థానిక పోలీసులు ఎమ్మార్వో కుమ్మక్కై దళితులగుడిసెలను తగలబెట్టించడం మహిళలను కొట్టడం దళిత జాతిని అవమానించడమేనని వెంటనే కలెక్టర్ స్థానిక పోలీసులు ఎమ్మార్వో పైచర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో నలగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో బాధిత దళిత మహిళలు పాల్గొన్నారు.





# భారీ వర్షంతో పొంగిపొర్లుతున్న వాగులు,చెరువులు వర్షాలతో స్తంభించిన జనజీవనం

## పలు గ్రామాల్లో రోడ్లపైకి నీరు, రాకపోకలకు తీవ్ర అంతరాయం

## పలు చోట్ల నీట మునిగిన పంట పొలాలు

## పోనుగోడు వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్



గరిడేపల్లి,ఆగస్టు 13(ప్రజా జ్యోతి):

గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాల్లో వాగులు, వంకలు,చెరువులు పొంగిపొర్లుతున్నాయి.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో వాగును జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ బుధ వారం రాత్రి పరిశీలించారు. రాత్రి పూట ప్రజలను ఈ బ్రిడ్జి వద్దకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వ కార్యాలయంలో రిలీఫ్ క్యాంపు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏఏ గ్రామాల మధ్య వాగులు, ఎక్కడ కల్వర్టుల పై నుంచి వరద నీరు పోతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వర్షం వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామంలోకి వెళ్లేందుకు మరో రెండు మార్గాలు ఉండడంతో ఎలాంటి ఇబ్బంది లేదని అలాగే పరెడ్డిగూడెం, గారకుంటతండ గ్రామాలలో వర్షానికి పాక్షికంగా రెండు ఇండ్లు దెబ్బతిన్నాయని తహసిల్దార్ బండ కవిత కలెక్టర్ కు వివరించారు. ఆయన వెంట హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు,తహసిల్దార్ బండ కవిత,ఎంపీడీవో సరోజ,ఎస్సై చలికంటి నరేష్,పంచాయతీ రాజ్ శాఖ ఏఈ కళ్యాణ్,ఆర్ఐ రాంబాబు,పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ పలు శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

మిర్యాలగూడ,ఆగస్టు 13, ( ప్రజాజ్యోతి ):

– రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయ్ అంటున్న వాతావరణ శాఖ సూచనల మేరకు ప్రజలు, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఛాంబర్ లో ఎంపిడిఓలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణానది, మూసినది, తుంగపాడు బంధం,పాలేరువాగుల వెంట ఉన్న గ్రామ ప్రజలు నదుల, వాగుల వద్దకు వెళ్ల వద్దన్నారు. భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు అనవసరంగా బయటకు వెళ్ళవద్దని ఆయన కోరారు. వాగులు, నదులు దాటే ప్రయత్నం చేయ వద్దని సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీఓలు ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నదులు, వాగులకు వెళ్లే దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. డివిజన్ లోని ఏదైనా గ్రామంలో విపత్కర పరిస్థితులు ఏర్పడితే, ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రజలు డివిజన్ లోని కంట్రోల్ రూం టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ 086892 95001కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డివిజన్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ సురేష్ కుమార్, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, ఎం. రమేష్ లు పాల్గొన్నారు.



## అందరి ఇండ్ల పై జాతీయ జెండా ఎగరేసి, స్వాతంత్ర్య అమరవీరులకు నివాళులు అర్పించాలి

### - పందుల సత్యం గౌడ్



**చండూరు ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి):**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం లో భాగంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అనంతరం పలువురు బిజెపి నాయకుల ఇంటి పైన జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితంగా భరతమాత బానిస సంకెళ్ళ నుండి విముక్తి లభించిందని, ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరేసి ఆ మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించాలని అన్నారు. "విభజన గాయాల స్మృతి దినాన్ని స్మరించుకుంటూ" హర్ ఘర్ తిరంగా, భారతమాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసిమోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, బిజెపి జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, సామ వెంకటరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, పుల్కరం నాగరాజు, కోశాధికారి మంచుకొండ సాగర్, యువ మోర్చా అధ్యక్షులు దోటి శివకుమార్, బూత్ అధ్యక్షులు గన్నవరం నాగరాజు, భూతరాజు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికలను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

**నల్గొండ టూ టౌన్ పోలీసుల విజయవంతమైన రక్షణ మిషన్**

**అర్ధరాత్రి నుంచి ఉదయం వరకూ 6 గంటల్లో మైనర్ బాలికల రక్షణ**

**నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు**

**నల్గొండ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)**

నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలసదనం నుండి అర్ధరాత్రి సమయంలో తప్పించుకుని హైదరాబాద్ వైపు వెళ్లిన ఇద్దరు మైనర్ బాలికలను, టూ టౌన్ ఎస్సై సైదులు సీసీ కెమెరాల సహాయంతో కేవలం 6 గంటల్లోనే కేసును చేదించారు సిబ్బంది గుర్తించి సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం వారిని సంరక్షణ అధికారి మరియు తల్లిదండ్రుల సంరక్షణకు అప్పగించారు. ఈ ఘటనలో హెడ్ కానిస్టేబుల్ రాజు మరియు కానిస్టేబుల్




బాలకోటిలు ప్రత్యేక పాత్ర పోషించినట్లు టూ టౌన్ ఎస్.ఐ సైదులు తెలిపారు. ఈ కేసును వేగవంతంగా, సమర్థవంతంగా పనిచేసిన ఎస్సై సైదులు మరియు సిబ్బందిని డిఎస్పీ శివరాం రెడ్డి అభినందించారు.

## భారీ వర్షాల దృష్ట్యా నల్లగొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదు**

**ంనల్లగొండ రూరల్ ఎస్.ఐ సైదాబాబు**

**నల్లగొండ,రూరల్ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)**

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ రూరల్ ఎస్ఐ. డి.సైదాబాబు బుధవారం ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నర్సింగ్భట్ల వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని ఆయన ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే డయల్ 100 చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్లు వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలి.

## కామ్రేడ్ ఏచూరి స్ఫూర్తితో యువత పోరాడాలి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 13 (ప్రజాజ్యోతి)**

కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో నేటి యువత పోరాడాలని సిపిఎం పార్టీ పోచంపల్లి మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి 73వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పలువురు మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. సీతారాం ఏచూరి ఉత్తమ పార్లమెంటేరియన్ గా ఉండి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగించిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు వద్దేపల్లి యాదగిరి నాయకులు వెంకటేశు శ్రీను రాజన్ బాబూ శ్రీనివాస్ రామచంద్రము మహంకాళి పాల్గొన్నారు.




## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడుబీ బండ శ్రీశైలం**

**చండూరు ఆగస్టు 13 ( ప్రజా జ్యోతి):**

చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని బోడంగి పర్తి, తాస్కాని గూడెం, శిర్ధపల్లి గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం లో భాగంగా స్థానిక సమస్యలను సిపిఎం సర్వే బృందంఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలకు నేర్మట, ధోనిపాముల, బంగారిగడ్డ, శిర్ధపల్లి, బంగారుగడ్డ, ఇడుకుడా, తాస్కాని గూడెం,చోల్లేడు, సోలిపురం, మునుగోడు, ఈ గ్రామాల నుండి 26 ఆటోల ద్వారా విద్యార్థులు హాజరవుతున్నారని ఆయన అన్నారు. గతంలో నేర్మట నుండి బోడంగిపర్తి గ్రామానికి ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పించారు గాని మధ్యలోనే ఆర్టీసీ బస్సును బంద్ చేశార ని ఆయన అన్నారు. ప్రైవేటు వాహనాల ద్వారా ప్రయాణం చేయడం వలన విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. బోడంగిపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వర్షాలు వచ్చినప్పుడు నీరు నిల్వ ఉంటుందని, ప్రధాన రహదారి వద్ద మీరు నిలుస్తుందని ఆయన అన్నారు. వీధిలైట్ల నిర్వహణలో కొంత లోపంగా ఉందని అన్నారు. ప్రధాన రహదారి పక్కన మూలమలుపుల వద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన రాస ప్రభుత్వం కోరుతున్నారు. బోడంగిపర్తి, పుల్లెంల,శిర్ధ పల్లి, లింకు రోడ్లను పూర్తిచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆ గ్రామంలోని ప్రతి స్తంభానికి ఒక వీధిలైటు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని బజారులలో సీసీ రోడ్లు, మురికి కాల్వలు



నిర్మాణం చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, ఆ గ్రామ ప్రజలు కట్కూరి సైదులు, వరికుప్పల యాదయ్య, కారింగు నరసింహ, రేవల్లి మహేష్, నల్ల చంద్రయ్య, ఎస్.కె రాజా వల్లి, కర్నాటి నరసింహ, కారింగు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పులిచింతలకు మూడు లక్షల పైగా ఇన్ ఫ్లో

**కొనసాగుతున్న వరద ప్రవాహం**

**12 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్న ప్రాజెక్టు డ్యామ్ అధికారులు**

**నాలుగు యూనిట్ల నుండి 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**

చింతలపాలెం ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, మూసి నది నుండి పులిచింతల కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 3.5 లక్షలు దాటడంతో ప్రాజెక్టు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు. 12 గేట్ల ఎత్తడంతో పులిచింతల ప్రాజెక్టు నిండుకుండలా దర్శనమిస్తుంది. బుధవారం రాత్రి 8 గంటల వరకు ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 39.5040 టీఎంసీలుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 170.7984 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 3, 50,841 క్యూసెక్కులు నమోదు కాగా, అవుట్ ఫ్లో 3,64,082 క్యూసెక్కులుగా నమోదయింది. 11 రేడియల్ క్రస్ట్ గేట్లు 4 మీటర్లు, ఒక గేటు 2.5 ఎత్తి 3,47,082 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. లీకేజీల ద్వారా 400 క్యూసెక్కులు, ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జెన్కో ద్వారా ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం 16,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్ర సామర్థ్యం 120 మెగావాట్లు కాగా, ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది.



# సాగర్ లో విద్యుత్ అధికారుల తనిఖీలు



నాగార్జునసాగర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

విద్యుత్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బుధవారము నాగార్జునసాగర్ లోని పైలన్ కాలనీ,హిల్ కాలనీ,లో విద్యుత్ అధికారులు,ఇంటింటికి తిరిగి,తనిఖీలు చేపట్టారు,ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ వినియోగించి విద్యుత్ బిల్లులు చెల్లించన వారిని,విద్యుత్ వినియోగించుకోకుండా నిరుపయోగంగా ఉన్న వాటిని తనిఖీ చేసి వారి వద్ద నుంచి విద్యుత్ బకాయిలను జమ చేయడం,పూర్తిగా ఉపయోగములో లేని విద్యుత్ మీటర్లను,విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు,మరల వినియోగదారుల అవసరాలకు, మేరకు విద్యుత్ అధికారులను సంప్రదించి విద్యుత్ మీటర్ ను వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జే ఓ,పాండురంగ,జే ఓ,పాండురంగ,జే ఓ,రాము,యూడీసీ ,వెంకటేశ్వర్లు,కోటయ్య,ఎల్డిసి,చిన్నారావు,సురేష పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం..కమిషనర్ గురులింగం...

నాగార్జునసాగర్ ఆగస్టు 13(ప్రజా జ్యోతి)

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మాణంలో పట్టణ ప్రజలు భాగస్వామ్యం కావాలి నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ గురులింగం పిలుపునిచ్చారు,బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ గురులింగం సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు,మత్తును నిర్మూలిద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం అనే నినాదాన్ని పగడాలు పలికారు,అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మత్తు బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న,యువతకు, పట్టణ ప్రజలకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ తన వంతు కృషి చేయాలన్నారు,నేటి సమాజంలో రోజురోజుకూ మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పెడతోవ పడుతున్న యువసమాజం కు సరైన సందేశం అందించాలి అన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ అధికారులు,మరియు మున్సిపల్ సిబ్బంది, యం మహేష్,కే సంధ్య,బాలాజీ,అర్చన,కీర్తి రెడ్డి, జయరాజు,చెన్న మల్లు ఉమ్మా,విజయ్ కుమార్,రవికుమార్,సైదా,శ్రీ ను,మల్లేష్,హరికాంత్,మల్లేష్,సురేష్,శ్రీనివాస్,కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు



# రానున్న మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి..

## క్లౌడ్ బరెస్ట్ సందర్భంలో అనుసరించాల్సిన కార్యచరణ, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దిశా నిర్దేశం

## అధికా రులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు

## ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్తలు

## సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలుపడుతుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఇవాళ(బుధవారం) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్లౌడ్ బరెస్ట్ సందర్భంలో అనుసరి ంచాల్సిన కార్యచరణ, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్( వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. రానున్న మూడు రోజులు అధికా రులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ అప్రమ త్తంగా ఉండాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అధికార యం త్రాంగానికి ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మార్గనిర్దేశం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలని, అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందు గానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని నిర్దేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్‌లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్‌ఎం రేడియోల్లో అలర్ట్ చేయాలని దిశా నిర్దేశం చేశారు. పరిస్థితులను బట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాని సూచించారు. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.



### నీటిపారుదల శాఖలో సెలవులు రద్దు: మంత్రి ఉత్తమ్

నీటిపారుదల శాఖలో సెలవులు రద్దు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నీటిపారుదల శాఖలో అన్ని విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టులు, అనకట్టలు, కాల్వలతో పాటు చెరువులపై నిఘా పెంచాలని దిశానిర్దేశం చేశారు. విపత్తు సూచనలు కనిపిస్తే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గ నిర్దేశం చేశారు.